## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 239 | volume: 1, Issue: 239 | ఆదివారం 29 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00

## ఎల్‌బీ స్టేడియంలో క్రీడల సందడి...



**హైదరాబాద్:** హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఎల్‌బీ స్టేడియంలో "తెలంగాణ లెజిస్లేటర్స్ స్పోర్ట్స్, కల్చరల్ మీట్" తొలి ఎడిషన్ ఘనంగా ప్రారంభమైంది. "ఫిట్ లీడర్స్ □ ఫిట్ స్టేట్" అనే సందేశంతో ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనమండలి, శాసనసభ సభ్యులకు నిర్వహించే ఈ క్రీడలు గత 14 సంవత్సరాలుగా నిలిచిపోయిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వాటిని మళ్లీ ప్రారంభించారు. కార్యక్రమాన్ని ప్రారంభించడమే కాకుండా సహచర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి పలు క్రీడల్లో స్వయంగా పాల్గొని అందరిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎల్‌బీ స్టేడియంకు గొప్ప చరిత్ర ఉందని, ప్రపంచ స్థాయి క్రీడాకారులు ఇక్కడ ఆడినట్టు గుర్తు చేశారు. ఈ స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే గచ్చిబౌలి క్రీడా మైదానాలను రూ.700 కోట్లతో ప్రపంచ స్థాయి సదుపాయాలతో అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. 2034 నాటికి ఒలింపిక్స్ నిర్వహించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. మూడు నెలల్లో పనులు ప్రారంభించి, వచ్చే మూడేళ్లలో గచ్చిబౌలిలో అన్ని క్రీడలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బేగంపేట హాకీ మైదానాన్ని కూడా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు క్రీడాపోటీలు నిర్వహించగా, ముఖ్యమంత్రి స్వయంగా ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. మొత్తం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి, క్రీడల ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేసింది.

## జలమండలి లోగో దుర్వినియోగంపై కఠిన చర్యలు

**హైదరాబాద్:** హైదరాబాద్ జలమండలి లోగోను అనధికారికంగా వినియోగిస్తున్న ప్రైవేట్ నీటి ట్యాంకర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఇటీవల కొందరు వ్యక్తులు జలమండలి అధికారిక గుర్తింపు చిహ్నాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. జలమండలి లోగో అనేది ప్రభుత్వ అధికారిక గుర్తింపు చిహ్నామని, దీనిని అనుమతి లేకుండా వినియోగించడం చట్ట విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. ప్రైవేట్ ట్యాంకర్లు ఈ లోగోను ఉపయోగించడం వల్ల ప్రజలు వాటిని ప్రభుత్వ సేవలుగా భావించే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ఇది మోసపూరిత చర్యగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు. ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా సరఫరా అయ్యే నీరు సాధారణంగా బోర్‌వెల్‌ల నుంచి సేకరించబడుతుందని, అది జలమండలి ప్రమాణాల ప్రకారం శుద్ధి చేయబడినది కాదని అధికారులు తెలిపారు. ఈ నీటి నాణ్యతపై పరీక్షలు కూడా జరగకపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్లను బుక్ చేసుకునే సమయంలో అధికారిక మార్గాల ద్వారానే బుక్ చేసుకోవాలని సూచించారు. టోల్ ఫ్రీ నంబర్ 155313 ద్వారా మాత్రమే సురక్షితమైన, శుద్ధి చేయబడిన నీటిని పొందవచ్చని తెలిపారు. ఇటీవల నిర్వహించిన తనిఖీలలో ఒక ప్రైవేట్ ట్యాంకర్ జలమండలి లోగోను అనధికారికంగా వినియోగిస్తున్నట్లు గుర్తించి, ఆ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకున్న ఎండీ అశోక్ రెడ్డి, లోగో దుర్వినియోగం ఎక్కడ జరిగినా వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ఇలాంటి ఘటనలను సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. మొత్తంగా జలమండలి సేవలపై ప్రజల నమ్మకాన్ని కాపాడేందుకు, అక్రమ చర్యలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## విమానయాన రంగంలో కొత్త దశ...




**నోయిడా:** ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంత అభివృద్ధి చరిత్రలో మరో కీలక ఘట్టం నమోదైంది. జేవర్‌లో నిర్మించిన రెండో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘనంగా ప్రారంభించారు. దేశాన్ని "వికసిత్ భారత్" దిశగా తీసుకెళ్లే ప్రణాళికలో భాగంగా ఈ విమానాశ్రయం కీలక మౌలిక వసతిగా నిలుస్తుందని ప్రభుత్వం పేర్కొంది. పెరుగుతున్న విమాన ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ ప్రాజెక్ట్, భవిష్యత్ భారత ఆర్థిక అభివృద్ధికి పునాది వేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జేవర్ విమానాశ్రయం ఆసియాలోనే అతిపెద్ద విమానాశ్రయాల్లో ఒకటిగా రూపుదిద్దుకుంది. ఆధునిక సాంకేతికతతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌లో ఎయిర్ కార్గో టెర్మినల్, మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ (ఎంఆర్‌వో) కేంద్రాలు, ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. సంవత్సరానికి సుమారు 7 కోట్ల మంది ప్రయాణికులను నిర్వహించే సామర్థ్యం ఈ విమానాశ్రయానికి ఉండటం దీని ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఈ స్థాయి సామర్థ్యం భారత విమానయాన రంగంలో ఒక పెద్ద మార్పుకు దారి తీస్తుందని నిపుణులు భావిస్తున్నారు. జేవర్ విమానాశ్రయం నిర్మాణం ద్వారా ప్రాంతీయ సమతుల్యతను కూడా సాధించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. దేశంలోని ఉత్తర ప్రాంతాల్లో అభివృద్ధి వేగాన్ని పెంచే ఈ ప్రాజెక్ట్, భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులకు ద్వారం తీస్తుందని భావిస్తున్నారు. మొత్తంగా జేవర్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం భారత విమానయాన రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాన్ని గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయిగా నిలవనుంది. ఇది కేవలం ఒక విమానాశ్రయం మాత్రమే కాకుండా, దేశ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే శక్తివంతమైన ప్రేరణగా నిలుస్తోంది.

## భువనేశ్వర్ విమానాశ్రయంలో యాంటీ హైజాక్ మాక్ డ్రిల్



**భువనేశ్వర్:** ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో భువనేశ్వర్ విమానాశ్రయంలో యాంటీ హైజాక్ మాక్ ఎక్సర్‌సైజ్ 2026 నిర్వహించారు. ఈ విన్యాసం ద్వారా విమాన భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా అధికారులు తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్, ప్రత్యేక ఆపరేషన్స్ గ్రూప్, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ, ఇంటెలిజెన్స్ బ్యూరో, రాష్ట్ర పోలీసులు మరియు ఎయిర్‌లైన్ భాగస్వాములు పాల్గొన్నారు. అన్ని సంస్థలు సమన్వయంతో పనిచేసి అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే అంశంపై ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ విన్యాసంలో హైజాక్ వంటి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే విధానాలను పరీక్షించారు. వేగవంతమైన స్పందన, సమాచార మార్పిడి, భద్రతా చర్యల అమలుపై ప్రత్యేక దృష్టి సారించారు. విమానాశ్రయ భద్రతను అత్యున్నత స్థాయిలో ఉంచేందుకు ఇలాంటి మాక్ డ్రిల్లులు అవసరమని అధికారులు పేర్కొన్నారు. సమన్వయంతో పనిచేసే విధానం ద్వారా ఎటువంటి ముప్పును సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని భద్రతా సంస్థలు నిరంతరం అప్రమత్తంగా ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. మొత్తంగా ఈ యాంటీ హైజాక్ మాక్ డ్రిల్ ద్వారా భువనేశ్వర్ విమానాశ్రయం భద్రతా వ్యవస్థలు మరింత బలోపేతం అయినట్లు అధికారులు తెలిపారు.

## పాకిస్థాన్‌లో తీవ్ర ఇంధన సంక్షోభం



**ఇస్లామాబాద్:** దాయాది దేశం పాకిస్థాన్ ప్రస్తుతం తీవ్రమైన ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పశ్చిమాసియా లో నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావంతో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ) ధరలు భారీగా పెరిగాయి. దేశవ్యాప్తంగా 11.67 కిలోల గ్యాస్ సిలిండర్ ధర పాకిస్థాన్ రూపాయల్లో రూ.5,135కు చేరడం ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా పంజాబ్ ప్రావిన్స్ లో ఈ ధరల పెరుగుదల మరింత ఎక్కువగా నమోదవుతోంది. పాకిస్థాన్‌లో ఇంధన నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయి. దేశంలో కేవలం 11 రోజులకు సరిపడే ముడి చమురు మాత్రమే మిగిలి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అదేవిధంగా 27 రోజులకు సరిపడే పెట్రోల్, 21 రోజులకు సరిపడే డీజిల్, కేవలం 9 రోజులకు సరిపడే ఎల్‌పీజీ నిల్వలు మాత్రమే ఉన్నట్లు సమాచారం. పాకిస్థాన్ తన పెట్రోలియం అవసరాల్లో దాదాపు 70 శాతం మధ్యప్రాచ్య దేశాలపై ఆధారపడుతోంది. ప్రస్తుత ఉద్రిక్తతల కారణంగా సరఫరా మార్గాలు దెబ్బతినడంతో దిగుమతుల్లో అంతరాయం ఏర్పడింది. మార్చి నెలలో రావాల్సిన 8 ఎల్ఎన్‌జీ కార్గోలలో కేవలం రెండు మాత్రమే చేరడం పరిస్థితి తీవ్రతను చూపుతోంది. ఈ నేపథ్యంలో హర్మూజ్ జలసంధి ద్వారా చమురు రవాణా కొనసాగేందుకు ఇరాన్‌తో పాకిస్థాన్ ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. ఈ చర్చలు సఫలమైతే ఇంధన సంక్షోభం కొంతవరకు తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. లేదంటే ఏప్రిల్ మధ్య నాటికి పరిస్థితి మరింత విషమించవచ్చని హెచ్చరిస్తున్నారు. మొత్తంగా పాకిస్థాన్‌లో ఇంధన సంక్షోభం దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ప్రజల జీవన ప్రమాణాలు క్షీణించే అవకాశం ఉండటంతో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

## అమెరికా క్షిపణుల వినియోగంపై ఆందోళన



**డెస్క్:** పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ వాతావరణం రోజురోజుకు తీవ్రతరం అవుతోంది. ఇరాన్ పై ఇజ్రాయెల్ క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు కొనసాగిస్తుండగా, ఇరాన్ కూడా ప్రతీకార దాడులతో పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చుతోంది. ఈ సంఖ్య అమెరికా రక్షణ వర్గాల్లో ఆందోళనకు కారణమవుతోంది. ఎందుకంటే సాధారణంగా అమెరికా సంవత్సరానికి సుమారు 90 క్షిపణులనే కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో తక్కువ కాలంలో భారీగా వినియోగించడం నిల్వలపై ప్రభావం చూపుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ గణాంకాల ప్రకారం, అమెరికా ప్రతి సంవత్సరం పరిమిత సంఖ్యలోనే తోమహాక్ క్షిపణులను కొనుగోలు చేస్తోంది. 2026 సంవత్సరానికి కూడా యూఎస్ నేవీ కేవలం 57 క్షిపణులకే అభ్యర్థన పంపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం యుద్ధంలో వీటి వినియోగం పెరగడంతో నిల్వలు తగ్గుతున్నాయనే చర్చలు సాగుతున్నాయి. అయితే ఈ వార్తలను వైట్ హౌస్ ప్రతినిధులు ఖండిస్తున్నారు. మొత్తంగా పశ్చిమాసియా యుద్ధం కేవలం ప్రాంతీయ సమస్యగా కాకుండా, ప్రపంచ భద్రతా పరిస్థితులపై ప్రభావం చూపే స్థాయికి చేరుకుంటోంది. క్షిపణుల వినియోగం, రక్షణ వ్యయాలు పెరగడం, అంతర్జాతీయ ఉద్రిక్తతలు ఇవి భవిష్యత్‌లో మరింత సంక్లిష్ట పరిస్థితులకు దారితీయవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో తైబజార్ వేలం: 81.1000



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 28** సిరికొండ మండలంలోని పెద్ద వాల్గొట్ గ్రామపంచాయతీ పరిధిలో తైబజర్ వేలం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వేలంలో వేములవాడ రాజేశ్వర్ 81,100తో అత్యధిక ధర పలికి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను తై బజార్ హక్కులను దక్కించుకున్నారు. ఈ వేలానికి కనీస ప్రభుత్వ పాటను 66,000గా డి.ఎల్.పి.ఓ నిర్ణయించారు. వారి ఆదేశాల మేరకు అన్ని నిబంధనలు పాటిస్తూ వేలం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. స్థానిక అధికారులు మరియు గ్రామస్థుల సమక్షంలో జరిగిన ఈ వేలం ప్రశాంతంగా ముగిసింది. ఇట్టి కార్యక్రమంలో గౌరవనీయులైన సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ గారు తలకట్ల రాముల ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి మాలవత్ రాజు నాయక్ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## గుండారం గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి



**బెజ్జంకి, మార్చి 28 (మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుండారం గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి భీమయ్య, బూత్ అధ్యక్షులు ఎలుక శ్రీశైలం గ్రామ ప్రజలతో కలిసి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు, ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ ప్రజల తరఫున వినతిపత్రాన్ని సమర్పించారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామ ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల కష్టాల్లో తాను అండగా ఉంటానని తెలిపారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి భీమయ్య, బూత్ అధ్యక్షులు ఎలుక శ్రీశైలం (7వ వార్డు సభ్యులు), బీజేపీ నాయకులు కందిరాజు, కోరుకొప్పుల యాదయ్య, నల్లూరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రావుట్ల గ్రామంలో కొత్త చలివేంద్రం ప్రారంభం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 28** సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో కొత్త చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. స్మశాన వాటిక సమీపంలో నిర్మించిన స్నాన గదులు, కుండులు, పశువుల కోసం నీటి తొట్టెలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు, సెక్రటరీ కిషన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## న్యావనంది గ్రామంలో చలివేంద్రం ప్రారంభం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 28** సిరికొండ మండలంలోని న్యావనంది గ్రామంలో చలివేంద్రం కార్యక్రమాన్ని సర్పంచ్ దీప నరేంద్ర్ ప్రారంభించారు. ఉప సర్పంచ్ గంగాధర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేంద్ర్, వార్డు సభ్యులు, సెక్రెటరీ శ్రీధర్ మరియు అనేక గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ పౌరులు ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా స్వీకరించారు.

## ఇందిరమ్మ ఇల్లు ఇల్లులేని నిరుపేదలకు ఇంటి స్థలాలు లేని వారికి ఇప్పిస్తాం

**-ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం చేసిన ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరా బేగం....**

**ఎల్లారెడ్డిపేట మార్చి 28 : (మన వార్త ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఆడేపు అజయ్ అనే ఇందిరమ్మ లబ్ధిదారు గృహన్ని ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం,రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు,ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం, మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులను ఆమే కోరారు, మండలంలో మొత్తం 49, ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలు చేయడం జరిగిందని మిగితవి స్లాబ్ లేవల్లో ఉన్నాయన్నారు, ఏప్రిల్ మాసంలో రెండవ విడుత ఇందిరమ్మ ఇల్లు ఇల్లులేని నిరుపేదలకు ఇంటి స్థలాలు లేని వారికి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు చెప్పారు,ఇందిరమ్మ లబ్ధిదారులకు నిర్మాణం విషయంలో గాని ఇసుక బిల్లుల విషయంలో గాని సహకరిస్తామన్నారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సభ్యుల లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ బాయ్, టౌన్ ప్రెసిడెంట్ చెన్ని బాబు, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, నాయకులు బండారి బాల్రెడ్డి గంట బుచ్చాగౌడ్ , మెండే శ్రీనివాస్ యాదవ్ , ఇమామ్ బాయి, షకీల్, సంతోష్, లున్నారు, నూతన గృహప్రవేశం సందర్భంగా లబ్ధిదారులు బంధు మిత్రులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు విందు బోజనాలు ఏర్పాట్లు చేశారు



## రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో EGS నిధుల ద్వారా సిసి రోడ్డుకు భూమి పూజ

**ఎల్లారెడ్డిపేట మార్చి 28: (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ఈజిఎస్ ద్వారా మంత్రి సీతక్క, చోరువా తో ఉమ్మడి జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్రవాక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అస్మతుల్లా హుసేని, కి ధన్యవాదాలు ఈజీఎస్ నిధులతో బొప్పాపూర్ గ్రామంలో 25, లక్షలు మంజూరు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె సాహెబ్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అలాగే పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయ్యాలి అనే ఉద్దేశం తో ఆరు గ్యారెంటీతోపాటు అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ముందుకు సాగుతుందని అన్నారు,ఇట్టి నిధుల కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కొండాపురం వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వార్డ్ మెంబర్ చల్ల పద్మా రెడ్డి, స్థానిక వార్డ్ మెంబర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నీరటి దేవవ్వ భాను, ఇల్లెందుల రాజిరెడ్డి,ఏలూరి శ్రీనివాస్, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, తదితర నాయకులు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ముస్తాబాద్ మన వార్త మార్చి 28** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, గౌరవ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గారు పలు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఏం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ & జిపి15వ ఫైనాన్స్ నిధులతో రూ. 13 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి, అలాగే ఇందిరమ్మ కాలనీలో కాలనీలో రూ. 7.50 లక్షలతో మురికి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు

## రాచర్ల గొల్లపల్లి గ్రామ పంచాయతీ నందు గ్రామసభ



**ఎల్లారెడ్డిపేట మార్చి 28 :(మన వార్తా ప్రతినిధి)**2026.2027 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన వార సంత స్థానిక సర్పంచు కొండ రమేష్ గౌడ్,ఉప సర్పంచ్ పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి, యొక్క అధ్యక్షతన వేలం వేయగా ప్రభుత్వ అప్సెట్ రేట్ రానందున ఇట్టి వేలమును వాయిదా వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమములో మండల పంచాయతీ అధికారి మరియు ఉపసర్పంచు పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి, మరియు వార్డ్ సభ్యులు,ప్రజలు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అంగరంగ వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం..



**ఇల్లంతకుంట,మార్చి 28 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం మరుసటి రోజు శ్రీరామ పట్టాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మామిడి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పురోహితుడు రాజు శర్మ వేదమంత్రాల నడుమ శ్రీరామ పట్టాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టాభిషేక కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణానికి సహకరించిన దాతలను సర్పంచ్ మామిడి రాజు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కమిటీ సభ్యులు,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ చంద్రశేఖర్...



**చిన్న శంకరం పేట మార్చి 28 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా నేడు మెగా వైద్య శిబిరాన్ని స్థానిక వైద్యాధికారి సాయి సింధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, ఈ వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ ప్రారంభించారు, అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాలను, ఆస్పత్రిలో మెడిసిన్ పంపిణీ చేసే గది, రక్త పరీక్షలు నిర్వహించే ల్యాబ్ వంటివి ఆయన పరిశీలించారు, దంత వైద్య నిపుణులు డాక్టర్ సుకేష్ ని, గైనకాలజిస్ట్ డాక్టర్ హీనా కౌసర్, జనరల్ వైద నిపుణులు డాక్టర్ అక్షయ్ కుమార్, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ ప్రసాద్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఐశ్వర్య, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయి వెంకటేష్, వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సాయి సింధు సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమం లో నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిపుణులైన వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ప్రైవేట్ ఆస్పత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం అందుతుందని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిల వైపు మగ్గుచూపి నాణ్యమైన వైద్యాన్ని అందుకోవాలని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి సింధు, డాక్టర్ హృదయ్, డాక్టర్ హారిక, డాక్టర్ నందిని, డాక్టర్ కుమారి, సర్పంచ్ చంద్రశేఖర్ ఉపసర్పంచ్ భానుప్రసాద్ తో పాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బగ్గుమంటున్న ఎండలు-ఏర్పాటు కాని చలివేంద్రాలు




**ఎల్లారెడ్డిపేట మార్చి 28 :(మన వార్తా ప్రతినిధి )**రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో, మరియు రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, రోజురోజుకు ఎండలు పెరిగిపోతున్నాయి, ప్రయాణికులకు చల్లటి త్రాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం కానీ దాతలు కానీ ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు, అటు అడవుల్లో వన్యప్రాణులకు నీరు లేక కొట్టుమిట్టులాడుతున్నాయి, సరైన సమయంలో ప్రయాణికులకు, వన్యప్రాణులకు త్రాగునీరు అందకపోతే ఎండ దెబ్బ, తగిలి ప్రజలు మరణించే అవకాశం ఉంది ప్రభుత్వం గానీ దాతలు గాని వెంటనే స్పందించి ప్రయాణికులకు రద్దీగా ఉండే బస్టాండ్ ఆవరణలో గాని హాస్పిటల్ ఆవరణలో గాని మరియు ఆటో స్టాండ్ వద్ద గాని ఇట్టి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు

## గ్రామస్తుల సేవతో ఘనంగా మహోత్సవం..

**-దాతలను సత్కరించిన సర్పంచ్ మామిడి రాజు..**

**ఇల్లంతకుంట,మార్చి 28 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో అన్నదాన కార్యక్రమానికి అవసరమైన పేపర్ ప్లేట్లు,గ్లాసులు అందజేసిన దయ్యాల సురేష్‌ను సర్పంచ్ మామిడి రాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహోత్సవానికి దాతలుగా ముందుకొచ్చిన గ్రామస్తులను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సేవాభావంతో కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ, వార్డు సభ్యులు రేగుల కార్తీక్, రాకం సుమన్, అంతటి శ్రీకాంత్ గౌడ్, మామిడి శ్రీనివాస్, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, వర్తక వ్యాపారులు, హిందూ సంఘాలు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ చంద్రశేఖర్...



**చిన్నశంకరంపేట మార్చి 28 ( మన వార్త ప్రతినిధి )** చిన్నశంకరంపేట పంచాయితీ పరిధిలోని ఏడో వార్డులో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ పాలకవర్గం సమావేశమై బోర్ వేయించారు. శనివారం బోరు మోటర్ బిగించి స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ బోర్ ను ప్రారంభించారు. ఏడో వార్డులో బోర్ వేయించి నీటి ఎద్దడిని నివారించిన గ్రామ పాలక వర్గానికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏమ భాను ప్రసాద్, వార్డు సభ్యులు జాల సునీల్, రవి, తో పాటు నాయకులు రమేష్ గౌడ్, నిద్రపోయిన స్వామి, జావిద్, ఉ డుత శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్కోల్ గ్రామ పంచాయతీని డివిల్పిఓ సందర్శన నీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 28** గడ్కోల్ గ్రామ పంచాయతీని డిఎల్పిఓ సార్ గారు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ఇటీవల కొత్తగా బోర్ డ్రిల్లింగ్ ఏర్పాటు చేసినందున, ఆ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. సందర్శన సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను గ్రామ ప్రజలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సయ్యద్ మద్దుంహైమద్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేములవాడ గౌడ సత్రం సేవలు తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శం

**-కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్...**

**వేములవాడ మార్చి 28 (మన వార్త )**వేములవాడ పట్టణంలో నిర్వహిస్తున్న అఖిల భారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్రం సేవలు యావత్తు తెలంగాణ రాష్టానికి ఆదర్శమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు.కల్మషం లేని మనసుతో చేస్తున్న ఈ సేవలను గౌడ కుల బాంధవులు విస్తృతంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం కరీంనగర్ పట్టణంలోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో గౌడ సత్రం చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గౌడ కులస్తుల అభ్యున్నతికి కట్టుబడి సినీ నటుడు డాక్టర్ సుమన్ సారథ్యంలో వేములవాడలో గౌడ సత్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించేందుకు వచ్చే గౌడ భక్తులకు నిత్యం అన్నదాన సేవలు అందించే ఈ సత్రం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందనీ పేర్కొన్నారు. తెలంగాణలో గౌడ సత్రం ద్వారా భక్తులకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సాధించడం అభినందనీయమన్నారు. ఇంత గొప్ప సేవా కార్యక్రమానికి సినీ నటుడు సుమన్ గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో సత్రం సమర్థవంతంగా నడవడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో ఈ సత్రానికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. చిన్న వయసులోనే గౌడ సమాజానికి విశేష సేవలు అందిస్తున్న మహంకాళి శ్రీనివాస్ గౌడ్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో ఈ సత్రం మరింత విస్తరించి మరెన్నో సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు,కాశి పీఠాధిపతి శ్రీమాన్,బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు రేగుల మల్లికార్జున్,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోల కృష్ణస్వామి,రాష్ట్ర నాయకులు దాది అశోక్,గౌడ సత్రం డైరెక్టర్లు సురగొని రాజు,భైరవుని దేవయ్య, అబ్బ గొని సురేష్,రావుల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## రామచంద్రాపురంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుక



**మధిర,మార్చి28( మన వార్త):**తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిన నాటి నుండి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశం చేస్తున్న సందర్భంగా మధిర మండలం రామచంద్రపురం గ్రామంలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ మేదరమట్ల లీలా వతి పాల్గొని నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా లబ్ధిదారులు జోవెన బోయిన వెంకటకృష్ణ అనుష,స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవ మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఎంతో కాలంగా ఉంటానికి సరైన వసతి లేక రేకుల షెడ్డు కింద గడిపామని అటువంటి సందర్భంలో గత పది సంవత్సరాలు పాత ప్రభుత్వం కి వదిలేసినప్పటికీ ఇప్పటి ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి మమ్మల్ని ఆదుకుందని ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ వారు ఆనందాన్ని వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మేదరమెట్ల నరసింహారావు దేవరపు కృష్ణయ్య సంపసాల రమేష్ దేవరపు జగదీష్ బొగ్గుల కృష్ణారెడ్డి కోటా డేవిడ్ బట్టా గోపాల కృష్ణ కాకర్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## భరత్ విద్యాసంస్థల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**మధిర మార్చి28( మన వార్త):** భరత్ విద్యా సంస్థలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి శ్రీమతి మల్లు నందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భరత్ విద్యా సంస్థలు బావి భావ తరాలకు పౌరులను తయారు చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు చిన్ననాటి నుండే సక్రమమైన మార్గంలో మంచి విద్యను అభ్యసించడం వల్ల ఉన్నతమైన స్థానాలకు అధిరోహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత ,వైస్ చైర్ పర్సన్ కోన ధని కుమార్ మ,ఆరో వార్డు కౌన్సిలర్ వేమిరెడ్డి లక్ష్మీ తులసి ,15వ వార్డు కౌన్సిలర్ నకిరికంటి రాజేశ్వరి మరియు భరత్ విద్యాసంస్థల అధినేతలు శీలం వెంకట రెడ్డి , శ్రీమతి విద్యాలత , రిటైర్డ్ యమ్.డి.ఓవై రామలింగారెడ్డి, పాఠశాలల ప్రిన్సిపల్స్ జింకల కోటేశ్వరరావు ,డీన్ .రవీందర్ రెడ్డి , ప్రైమరీ ప్రిన్సిపల్ తాండ్ర ఉమా, ఇన్చార్జి బెల్లంకొండ స్రవంతి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా భరత్ విద్యా సంస్థల డైరెక్టర్ శీలం వెంక రెడ్డి మాట్లాడుతూ పిల్లలను అభినందించారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి తోడ్పడిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## భూపతి రెడ్డి ఆదేశానుసారం సీఎంఆర్ చెక్కుల పంపిణీ సీఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారుల కృతజ్ఞతలు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 28** భూపతి రెడ్డి గారి ఆదేశాల మేరకు గ్రామంలో సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పలు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేయగా, వారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గద్దల రాజారం (₹60,000), ఏరుగట్ల రాజన్న (₹60,000), అక్కునూరు లక్ష్మి (₹20,500), నాగేల్లి సుజాత (₹28,500), జంగం చిన్నికి (₹22,500), సిరసురామ్య (₹10,000), గద్దల సుభద్ర (₹8,000), మహమ్మద్ అర్పత్ (₹7,500) లకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనిత, నర్సింగ్ రాము, కిసాన్ కేత అధ్యక్షులు నర్సారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జగిరపు నర్సారెడ్డి, యూత్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, ఎక్స్ కార్యదర్శి భూమయ్య, వాడు మెంబర్ రాజేందర్, గోపి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగి, ప్రజల నుండి మంచి స్పందన లభించింది.

## శేరిపల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్...



**నార్సింగి మార్చి 28( మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ. 5 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ సంతోష గొండ స్వామి యాదవ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరో వార్డులో మట్టి రోడ్ల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి ఈ పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. గ్రామాభివృద్ధికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గ్రామంలో అవసరమైన విధుల్లో సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ నిర్మిస్తామని, మండలంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అరుణ్ యాదవ్, మల్లేశం గజవెల్లి నవీన్, కందరి శ్రీనివాస్, జంగర్ల మురళి, మానస కుమార్, మానస నవీన్, లక్ష్మి వెంకటేశం, శివ్వాల లక్ష్మి, కార్యదర్శి నాగరాజు, గ్రామస్థులు మల్లేశం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రఘుకుల తిలకుడి రాజ్యాభిషేక పట్టాభిషేక మహోత్సవ వైభవం

**-జై శ్రీరామ్ భక్తుల నినాదాలతో మార్మోగిన మిదిలా ప్రాంగణం...**



**భద్రాచలం, మార్చి 28. (మన వార్త ప్రతినిధి).**దక్షిణ అయోధ్యగా ఖ్యాతి గాంచిన భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం అపూర్వ వైభవంగా జరిగింది. మిథిలా ప్రాంగణంలో శనివారం జరిగిన ఈ వేడుకల్లో దేశ నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. రామాయణంలో శ్రీరాముడు పద్నాలుగేళ్ల అరణ్యవాసం అనంతరం అయోధ్యకు తిరిగి వచ్చి, దశరథ మహారాజు వాక్యాన్ని నిలబెట్టిన అనంతరం నిర్వహించిన పట్టాభిషేకాన్ని స్మరించుకుంటూ ఈ మహోత్సవం నిర్వహించడం విశేషం. ధర్మం పునఃప్రతిష్ఠకు ప్రతీకగా భావించే ఈ ఘట్టం నేటికీ భక్తుల్లో అపారమైన భక్తి భావాన్ని నింపుతోంది. మిథిలా ప్రాంగణం మొత్తం శ్రీరామ నామస్మరణలతో మార్మోగింది. "జయ శ్రీరామ్" నినాదాలతో నిండిపోగా, భక్తులు అపార భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులపై పుణ్య నదీజలాలను చల్లి ఆశీర్వదించారు. ఈ మహోత్సవంలో రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల హాజరయి పట్టు వస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తదితర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అభివృద్ధిపై మంత్రి వ్యాఖ్యలు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. భద్రాచలం ఆలయ అభివృద్ధి రామభక్తుల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ. 350 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించినట్లు వెల్లడించారు. భద్రాచలాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. భక్తులకు తీపి జ్ఞాపకాలు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం వంటి ప్రధాన వేడుకలకు హాజరైన భక్తులు ఆధ్యాత్మిక ఆనందంతో, తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు.

## గిరిజన ఉత్పత్తులకు కొత్త వేదికగా భద్రగిరి మార్ట్



**భద్రాచలం, మార్చి 28.(మన వార్త ప్రతినిధి).**స్థానిక గిరిజనుల ఆర్థికాభివృద్ధి, అటవీ ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన "భద్రగిరి మార్ట్" శనివారం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ మార్ట్‌ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో లాంఛనంగా ప్రారంభించారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ దూరదృష్టితో ఈ మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం గవర్నర్ మార్ట్‌లో ప్రదర్శనకు ఉంచిన వివిధ అటవీ ఉత్పత్తులను పరిశీలించారు. ప్రజలకు ఉపయోగకరమైన అనేక అటవీ వస్తువులను ఒకేచోట అందుబాటులోకి తేవడం అభినందనీయమని పేర్కొంటూ, ఈ కార్యక్రమం వెనుక కృషి చేసిన ఐటీడీఏ పీఓ బి. రాహుల్‌ను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణతో పాటు, స్థానిక గిరిజన కుటుంబాలకు ఆర్థిక బలం చేకూర్చే సదుద్దేశంతో భద్రగిరి మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గిరిజనుల సంప్రదాయ ఉత్పత్తులకు గుర్తింపు కల్పించడం, వారి జీవనోపాధిని మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఇప్పటికే ట్రైబల్ మ్యూజియం వంటి వినూత్న కార్యక్రమాలతో గుర్తింపు పొందిన ఐటీడీఏ పీఓ బి. రాహుల్ ఆధ్వర్యంలో భద్రగిరి మార్ట్ ప్రారంభం మరొక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజలు గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేసి, గిరిజన మహిళల స్వయం సహాయక సంఘాలు, గిరిజన రైతులకు ఆర్థికంగా చేయూత అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి పట్టాభిషేక వేడుకలు విజయవంతం



**భద్రాచలం, మార్చి 28.( మన వార్త ప్రతినిధి).**భద్రాచలంలో రెండు రోజుల పాటు నిర్వహించిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేక మహోత్సవాలు విజయవంతంగా పూర్తయ్యాయని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ తెలిపారు. ఈ వేడుకలను అత్యంత వైభోగంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని ఆయన అభినందించారు. దూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చినప్పటికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, తాగునీరు, అన్నప్రసాదం వంటి సేవలు సమర్థంగా అందించారని పేర్కొన్నారు. మహోత్సవాల సమాచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన పాత్రికేయులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అలాగే దేవస్థానం చేపట్టిన ఆన్‌లైన్ టికెట్ వ్యవస్థను ప్రశంసిస్తూ, భక్తులకు సులభతరం చేసిన చర్యగా అభివర్ణించారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులు స్వామివారి వేడుకలను వీక్షించేందుకు సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని తెలిపారు. భద్రాచలం రాలేని భక్తులు టెలివిజన్, సామాజిక మాధ్యమాల ద్వారా వీక్షించి స్వామివారి అనుగ్రహం పొందారని చెప్పారు. ప్రభుత్వం తరఫున ఆనవాయితీగా పట్టు వస్త్రాలు, ముత్యాలు, తలంబ్రాలు సమర్పించడం జరుగుతుందని, ఈ క్రమంలోనే సీతారాముల కళ్యాణం సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మహా పట్టాభిషేక వేడుకలకు గవర్నర్ శివప్రతాప్ శుక్ల స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించినట్లు తెలిపారు. అలాగే స్వామివారి తలంబ్రాలను కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు భక్తులకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని సూచించారు. భద్రాచలానికి విచ్చేసిన భక్తులకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున సేవలు అందించాయని, మంచినీళ్లు, మజ్జిగ, అన్నదానం వంటి సేవలు అందించిన వారి సేవలను కమిషనర్ కొనియాడారు. మొత్తం మీద శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు భక్తి, శ్రద్ధ, సమన్వయంతో విజయవంతంగా ముగిశాయని ఆయన పేర్కొన్నారు.

## కిష్టారావు పల్లెలో వెలుగులు నింపిన సేవా కార్యక్రమం..

**-నరసయ్య జ్ఞాపకార్థం ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్లు దానం...**

**ఇల్లంతకుంట,మార్చి 28 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని కిష్టారావు పల్లె గ్రామపంచాయతీ పరిధిలో ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్,టైమర్ వ్యవస్థను ఏర్పాటు చేసిన కార్యక్రమం శనివారం జరిగింది.క్రీస్తు శేషులు



కూస నరసయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కూస ప్రదీప్ గ్రామాభివృద్ధి దృష్ట్యా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామపంచాయతీ పరిధిలోని ముస్కోని పల్లెలో ఆటోమేటిక్ సిస్టమ్ స్ట్రీట్ లైట్‌ను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కుల మల్లవ్వ,ఉప సర్పంచ్ కడుదుల రాజయ్య,గ్రామ కార్యదర్శి బంగారు ఆంజనేయులు,చెంచు భూమయ్య, గూడా ఆంజనేయులు,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామానికి ఉపయోగపడే ఈ కార్యక్రమంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం...



**చిన్న శంకరంపేట మార్చి 28 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం గవలపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద శివపార్వతుల కళ్యాణోత్సవం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు, ప్రతి సంవత్సరం శ్రీరామనవమి మరుసటి రోజు శివపార్వతుల కళ్యాణమని నిర్వహిస్తుంటారు గవలపల్లిలో ఈ దేవాలయం కొన్ని వందల సంవత్సరాల క్రితం నిర్మాణం చేసిన దేవాలయం కాగా కొద్ది రోజుల క్రితం దేవాలయ పున:ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టి నాటి నుండి ఆనవాయితీగా వస్తున్న శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహిస్తున్నారు, ప్రతి సంవత్సరం ఐదు రోజులపాటు ఈ దేవాలయం వద్ద ఉత్సవాలు నిర్వహిస్తుంటారు నేడు శివపార్వతుల కళ్యాణం పురస్కరించుకొని ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనము, హోమం, శివపార్వతుల కళ్యాణం, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు, మాట్లాడుతూ భక్తుల కొంగు బంగారం గా పిలుస్తున్న రామలింగేశ్వర స్వామి దేవాలయం అతి ప్రాచీన దేవాలయం అని కొన్ని వందల సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ దేవాలయం శిథిలం కావడంతో దేవాలయాన్ని పున:ప్రతిష్ట చేసుకోవడం జరిగిందని నాటినుండి నేటి వరకు ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి మరిసటి రోజు ఉత్సవాలు ప్రారంభించడం జరుగుతుందని ఐదు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తామని దాతల సహకారంతో కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయం వద్ద ఐదు రోజులపాటు ఉత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని వారన్నారు స్వామివారి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ప్రాణాలు కాపాడిన మత్స్యశాఖ బృందం

**-గోదావరిలో ప్రమాదం నుంచి రక్షణ సమయోచిత స్పందనకు...**

**భద్రాచలం, మార్చి 28. ( మన వార్త ప్రతినిధి):**శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరిగిన



ఘటనలో ఓ యువకుడి ప్రాణాలను మత్స్యశాఖ సిబ్బంది సమయానికి స్పందించి కాపాడారు. వివరాల ప్రకారం, హైదరాబాద్‌కు చెందిన ఉదయ్ అనే యువకుడు గోదావరి నది వద్ద స్నానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు నదిలో జారి పడిపోయాడు. ఈ ఘటనను గమనించిన అక్కడ విధుల్లో ఉన్న మత్స్యశాఖ సిబ్బంది, స్విమ్మర్స్ వెంటనే అప్రమత్తమై రక్షణ చర్యలు ప్రారంభించారు. గజఈతగాడు ప్రసాద్ నీటిలోకి దూకి యువకుడిని బయటకు తీసుకువచ్చాడు. అనంతరం బాధితుడిని వెంటనే అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఈ రక్షణ చర్యల్లో మత్స్యశాఖ అధికారి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్ సమన్వయం కీలకంగా నిలిచిందని అధికారులు తెలిపారు.

## కుక్కల దాడి ఘటనపై హెచ్ఆర్సీ లో కేసు నమోదు...

**-50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ న్యాయవాది వినోద్ హిందుస్తానీ ఫిర్యాదు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 28** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో



వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి చూపు కోల్పోయిన బాలుడికి 50 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని కోరుతూ హై కోర్టు న్యాయవాది వినోద్ హిందూస్థానీ రాష్ట్ర మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హెచ్ఆర్సీ శనివారం నాడు కేసు నమోదు చేసింది. ఈ సందర్భంగా న్యాయవాది వినోద్ హిందూస్థానీ మాట్లాడుతూ పసివాడు శాశ్వతంగా చూపు కోల్పోయే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారని , మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని మండి పడ్డారు. విధి నిర్వహణలో విఫలమైన భువనగిరి మున్సిపల్ అధికారుల పై తక్షణమే శాఖాపరమైన , క్రిమినల్ చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్నారికి అవసరమైన అత్యుత్తమ వైద్యాన్ని పూర్తి ఉచితంగా ప్రభుత్వ ఖర్చుతోనే అందించాలని హెచ్ఆర్సీకి సమర్పించిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## ఆశా వర్కర్లకు రూ.18,000 కనీస వేతనం వెంటనే అమలు చేయాలి




**ములుగు జిల్లా మార్చి 28 మన వార్త ప్రతినిధి** పోలీసుల దాడులు అంగీకారయోగ్యం కాదు బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ఆశా వర్కర్లపై జరిగిన పోలీసుల తోపులాట ఘటనపై బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో స్పష్టంగా ఇచ్చిన హామీ ప్రకారం ఆశా వర్కర్లకు రూ. 18,000 కనీస వేతనం వెంటనే అమలు చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. అసెంబ్లీ ముట్టడి సందర్భంగా తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లపై పోలీసులు ఓవరాక్షన్ చేసి, అరెస్టుల పేరుతో మహిళలపై దాడి చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఈ ఘటనలో పలువురు ఆశా వర్కర్లు గాయపడటం బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆశా వర్కర్లకు న్యాయం చేయాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని జంపన్న స్పష్టం చేశారు. లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు.

## పడకల్ గ్రామాభివృద్ధి లక్ష్యంగా 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు ప్రారంభం



**కల్వకుర్తి. మార్చి 28. మనవార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ లో మంజూరైన ఐదు లక్షల రూపాయల సి.సి.రోడ్డు పనులను భూమి పూజ చేసి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ దోకురి సునీతా ప్రభాకర్ రెడ్డి ఉప సర్పంచ్ జినుకుంట్ల రాఘవేందర్ ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగాముందుకుసాగుతమన్నారు. ఈకార్యక్రమంలోగ్రామపంచాయతీ సెక్రెటరీ కుమార్, వార్డు సభ్యులు జోగు విజయ్ జిల్లెల సువాసిని, లట్టుపల్లి వసంత రంగారెడ్డి, అబ్దుల్ వాజీద్ , బురిగళ్ళ రాధిక రమేష్, బండగాల చందు, చెవిటి విజయమ్మ, జేనిగే నరసింహ, చెవిటి విజయ్ కుమార్, గ్రామంలోని నాయకులు, మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా.సూర్య



**వెంకటాపూర్ రామప్ప మార్చి 28 మన వార్త ప్రతినిధి** వెంకటాపూర్(రామప్ప)మండలంలోని ఆనందపూర్(పొర్కలపల్లి)గ్రామ వాస్తవ్యులు-ఎడ్ల.నర్సయ్య అకాల మరణం చెందగా,,తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి,నివాళులు అర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి,యూత్ జిల్లా నాయకులు-అప్పిడి.మహిపాల్ రెడ్డి,మేకల.రాజేష్,గ్రామకమిటీ అధ్యక్షులు-సిరంశెట్టి.సాగర్, కాంగ్రెస్ నాయకులు/ఇట్టబోయిన.బాలు యాదవ్,మేక.రమేష్,ఛాతరాజు.వెంకటేష్,తుమ్మల.రమణారెడ్డి,భూక్య.వెంకటేశ్వర్లు,ఛాతరాజు.రవి,అజ్మీరా.రాజు నాయక్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## హనీ బీ పెంపకంతో గ్రామీణ యువతకు ఉపాధి

**-శిక్షణ పొందిన వారు మార్కెట్ సాధించి ఆర్థికంగా ఎదగాలి: ఐటీడీఏ పీవో రాహుల్...**

**భద్రాచలం, మార్చి 28. (మన వార్త ప్రతినిధి):**తేనెటీగల పెంపకం ద్వారా యువతీ యువకులు స్వయం ఉపాధి అవకాశాలను



సృష్టించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ సూచించారు. శనివారం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో ఐదు రోజులపాటు నిర్వహించిన తేనెటీగల (హనీ బీ) పెంపక శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో సేకరించే తేనెకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నదని తెలిపారు. శిక్షణ పొందిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తేనె సేకరణ, నిల్వ, విక్రయాల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. మార్కెట్ సౌకర్యాలు కల్పించుకుని తేనె ఉత్పత్తులను విక్రయించడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ ఐదు రోజుల శిక్షణలో పాల్గొన్న వారికి తేనెటీగల ప్రాముఖ్యత, తేనె ఉత్పత్తి విధానాలు, కాలనీల నిర్వహణ, బీ బాక్సుల సంరక్షణ, సీజన్లకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తేనె సేకరణ పద్ధతులు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే తేనె ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడం, వాట్సాప్, ఆన్‌లైన్ వేదికల ద్వారా విక్రయాలు నిర్వహించే విధానాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను వెంటనే ఆచరణలో పెట్టి తేనెటీగల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందాలని రాహుల్ సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన యువతీ యువకులకు సర్టిఫికెట్లు, హనీ బీ బాక్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, శిక్షణార్థులు మరియు ఇతరులు

## కృష్ణాపురం గ్రామంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు...

**-పట్టు వస్త్రాలు సమర్పించిన అచ్చిరెడ్డి దంపతులు...**

**-శ్రీరామచంద్రమూర్తిని ఊరేగించిన గ్రామస్తులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతిసారి మార్చి 28** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం కృష్ణపురం , పెంచికల్ పహాడ్ గ్రామాల నడుమ ఉన్న శ్రీ సోమనాధేశ్వర , భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం రోజు



సీతారాముల కల్యాణ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. సీతా రామచంద్ర మూర్తులకు పట్టు వస్త్రాలను సమర్పించిన గ్రామ సర్పంచ్ పన్నాల మల్లికార్జున్ మౌనిక , అచ్చిరెడ్డి వసంత. కళ్యాణ తంతు వేడుకలో చైతన్య మహేందర్ రెడ్డి , కొమ్మర వెల్లి స్వప్న నరేందర్ రెడ్డి , వారాల సిరి సంతోష్ రెడ్డి , పన్నాల సునీల్ రెడ్డి , ఉప సర్పంచ్ సిలివేరు నర్సింగ్ రావు , యాదగిరిల , వార్డు సభ్యులు , గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వేడుకలను శ్రీరామ నవమి ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో ఐదు జంటల దంపతులు కూర్చొని స్వామి వారి కళ్యాణ మహోత్సవను భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణి వీక్షించిన గ్రామస్తులు పెద్దలు ఆనంద పరవశులైనారు. అనంతరం రాత్రి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన గ్రామస్తులకు ఆలయ కమిటీ సభ్యులు నేతృత్వంలో సుమారు 500 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సీతారాములను మేల తాళాల మంగళ వాయిద్యాలు నడుమ ఊరంతా ఊరేగిస్తూ జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ భక్తి పాటలు , భజనలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. గ్రామ ప్రజలు పెద్దలు యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య ఆశీస్సులను పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసాని క్రాంతి , సిలివేరు ప్రవీణ్ , సిలువేరు భూములు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోకల దమ్మక్క శబరి వారసులకు ప్రాధాన్యం కల్పించాలి


**- ప్రత్యేక జి.ఓ జారీ చేయాలని డిమాండ్ చేసిన ముర్ల రమేష్...**

**భద్రాచలం, మార్చి 28.(మన వార్త ప్రతినిధి):**దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి



దేవస్థానంలో నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణం, మహా పట్టాభిషేక ఉత్సవాల్లో పోకల దమ్మక్క, శబరి వారసులకు తగిన ప్రాధాన్యం కల్పించకపోవడం బాధాకరమని ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు ముర్ల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీరాముడిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించిన ఆదివాసి మహిళలైన పోకల దమ్మక్క, శబరి వారసులను ఈ ప్రతిష్టాత్మక ఉత్సవాలకు ఆహ్వానించకపోవడం చారిత్రక సంప్రదాయాలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే పోకల దమ్మక్క, శబరి స్మృతి యాత్రలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి వందలాది మంది కొండరెడ్డి, కోయ, నాయకపోడు గిరిజనులు తమ సంప్రదాయ నృత్యాలతో, శ్రీరామ నామస్మరణతో భద్రాచలం పురవీధుల్లో పాల్గొంటున్నారని గుర్తుచేశారు. పోకల దమ్మక్క, శబరిలను సాక్షాత్తు శ్రీరాముడు గుర్తించాడని విశ్వాసం ఉన్నప్పటికీ, నేటి ప్రభుత్వం, అధికారులు వారి వారసులను విస్మరించడం బాధాకరమని రమేష్ విమర్శించారు. గతంలో అనేకసార్లు సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ స్పందన లేకపోవడం విచారకరమన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సీతారాముల కళ్యాణం, మహా పట్టాభిషేక ఉత్సవాలకు చారిత్రక నేపథ్యం ఉన్న పోకల దమ్మక్క, శబరి వారసులను అధికారికంగా ఆహ్వానించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక జి.ఓ జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీలో స్థానిక ఆదివాసులకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం కూడా అన్యాయమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి పోకల దమ్మక్క, శబరి వారసులకు తగిన గౌరవం, ప్రాధాన్యం కల్పించాలని ముర్ల రమేష్ కోరారు. ఈ అంశంపై ఆదివాసి సంఘాలు కూడా తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, చారిత్రక సంప్రదాయాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ - కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రవిచందర్



**ములుగు జిల్లా మార్చి 28 మన వార్త ప్రతినిధి** ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా ఈ రోజు వారి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి ఇంటి నిర్మాణ పనులకు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న ములుగు మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ కేశెట్టి నవీన్, 13వ వార్డు కౌన్సిలర్ సిలువేరు సాంబయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అలోత్ దేవ్ సింగ్,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కుక్కల నాగరాజు,నాయకులు పొడాల కిరణ్, పొడాల కిశోర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**–కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ ...**



**కల్వకుర్తి. మార్చి 28. మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతూ గత వారం రోజుల క్రితం సిద్ధిగారి సంతోష మరణించింది. వారి కుటుంబ సభ్యులు పరామర్శించి అధైర్య పడద్దని ఏలాంటి సహాయ సహకారాలు కావాలన్నా రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ట్రస్ట్ తరపున తక్షణ సాయంగా ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అలాగే కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ తమ వంతు సహాయంగా మృతురాలు సిద్ది గారి సంతోష కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు సహాయం చేయడం జరిగింది. సిద్ది గారి సంతోష కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ అలాగే మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ తరపున తమ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగిందని వారికి తమ కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్య నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ నాయకులు మంగళపల్లి నరసింహ పాండు నాయక్ వెంకటేష్ శ్రీకాంత్ మహేష్ మురళి అంజి శ్రీకాంత్ రాఘవేందర్ శ్రీశైలం జంగయ్య జగన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సదరం క్యాంపుపై సెర్ఫ్ సిఈఓ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 28** సదరం క్యాంపుల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెర్ఫ్ సి ఈ ఓ దివ్య శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో సదరం పెండింగ్ కేసులు లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలని , అలాగే యుడిఐడి దరఖాస్తులపై వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భాస్కర్ రావు మాట్లాడుతూ జిల్లాలో సదరం సేవలను మరింత సమర్థ వంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పెండింగ్ కేసులను త్వరితగతిన క్లియర్ చేయాలి. యుడిఐడి దరఖాస్తులు వచ్చిన వెంటనే సదరంలో నమోదు చేయాలన్నారు. కొత్త దరఖాస్తులపై సమయానికి వికలాంగత సర్టిఫికేట్లు జారీ చేయాలి. రెన్యువల్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి. ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కారం కోసం ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలి. యుడిఐడి కార్డులను లబ్ధి దారులకు పంపిణీ చేసి , సంబంధిత డేటాను నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. డిజిటైజేషన్ , సరెండర్ , పోగొట్టుకున్న కార్డుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి. ఎన్ హెచ్ సి , పిడబ్ల్యుడి , ఎస్ హెచ్ జి సభ్యులలో యుడిఐడి కార్డులు లేనివారికి వెంటనే జారీ చేయాలి. ఈ సందర్భంగా డిఆర్డిఓ నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ నెలకు సంబంధించిన సదరం స్లాట్లు ఇప్పటికే విడుద లయ్యాయని తెలిపారు. లబ్ధిదారులు క్యాంపులకు సకాలంలో హాజరు కావడానికి వారికి ఫోన్ కాల్ ద్వారా ముందస్తుగా సమాచార మివ్వాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డా. కిరణ్ (ఆర్ఎంఓ ప్రభుత్వ ఆసుపత్రి భువనగిరి) , సుమన్ (ఏపిఓ పెన్షన్) , సదరం సిబ్బంది పాల్గొన్నారు.

## సత్సంగ సదనాన్ని సందర్శించిన తహసిల్దార్



**ఎల్లారెడ్డిపేట మార్చి 28 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనాన్ని శనివారము ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ సుజాత సందర్శించారు, తహసిల్దార్ సుజాత మొట్టమొదటిసారిగా వచ్చిన సందర్భంగా సత్సంగ సదనం శ్రీశ్రీశ్రీ సరస్వతి గోవిందా రాజు చారి ట్రబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా భక్త బృందం హరే రామ నామ సంకీర్తనతో ఆమెకు ఘన స్వాగతం పలికారు, ఆధ్యాత్మిక తో కూడిన శాలువాతో ఆమెను వారు సత్కరించారు, సత్సంగ సదనం వ్యవస్థాపక అధ్యక్షులు సరస్వతీ గోవిందా రాజుల జీవిత చరిత్ర సత్సంగ సదన ఏర్పాటు ఆయన రామ భక్తి ఆమెకు వివరించారు, సత్సంగ సదనంకు ఆనుకొని ఉన్న 566 సర్వే నెంబరు లోని 0–12 గుంటన్నర వ్యవసాయ భూమి ని 2010లో ఎల్లారెడ్డిపేటకు చెందిన ఎన్ ఆర్ ఐ కొండ ఆసిరెడ్డి వద్ద కొనుగోలు చేసి సత్సంగ సధనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు కాని రెవెన్యూ అధికారులు మోటేషన్ చేయలేదు,మోటివేషన్ పెండింగ్ లో ఉండడంతో దాని ప్రక్కనే ఆనుకుని ఉన్న ఎరుపుల తిరుపతి తండ్రి హమ్మయ్య పేరిట డబుల్ రిజిస్ట్రేషన్ అయ్యి ఉంది అంతేకాకుండా రైతు భరోసా కూడా అట్టి వ్యక్తి పేరిటనే అతని బ్యాంకు ఖాతాలో పడుతున్నాయి ఇట్టి విషయాన్ని సత్సంగ సదనం ప్రతినిధి బృందం అప్పటి తహసిల్దార్ రామచంద్రం కు ఆర్ఐ శ్రవణ్ కు ఫిర్యాదు చేయడం జరిగినప్పటికీ ఇంకా అట్టి పని పూర్తి కాలేదు పెండింగ్ లోనే ఉంది ఇట్టి విషయాన్ని సత్సంగ సదనం సందర్శించడానికి వచ్చిన తహసిల్దార్ సుజాతకు సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా ప్రతినిధి బృందం సభ్యులు ధ్యాపదేవయ్య రాంరెడ్డి కిషన్ అనంతరెడ్డి బాల్రెడ్డి రాము గుప్తా అట్టి స్థలాన్ని మోకా మీద చూపించి న్యాయం చేయాలని తహసిల్దార్ సుజాతను కోరారు,

## వీధి కుక్కల దాడిలో చూపు కోల్పోయిన బాబుకి అండగా భువనగిరి ఎంపీ...

**–చామల కిరణ్ కుమార్ రెడ్డి...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 28** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి , దుర దృష్టవశాత్తూ కంటిచూపును కోల్పోయిన చిన్నారి ప్రియాంష్ పరిస్థితి పై భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన బాలుడిని ఎంపీ స్వయంగా వెళ్లి పరామర్శించారు. కంటికి సంబంధించిన ప్రాథమిక చికిత్స పూర్తయిన నేపథ్యంలో , ఎంపీ ఎల్.వి. ప్రసాద్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి బాలుడి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన తక్షణమే స్పందిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో మరియు బీబీనగర్ ఎయిమ్స్ ఉన్నతాధికారులతో చరవాణి ద్వారా చర్చించారు. చిన్నారి ప్రియాంష్‌కు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది కలగకుండా , బీబీనగర్ ఎయిమ్స్ ద్వారా సాధ్య మైనంత మెరుగైన, అత్యాధునిక వైద్య చికిత్స అందేలా చూడాలని కలెక్టర్ ని , ఎయిమ్స్ అధికారులను ఎంపీ కోరారు. ఆడు కోవాల్సిన వయసులో ఇలాంటి ప్రమాదం జరగడం అత్యంత బాధాకరమని , బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి అండగా ఉంటామని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## చేగుంటలో తై బజార్ వేలంపాట 24 లక్షల 5 వేలకు కైవసం చేసుకున్న భూపాల్



**చేగుంట మార్చి 28 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో నేడు తై బజార్ వేలంపాటను స్థానిక సర్పంచ్ స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు, వేలంపాటలో గ్రామానికి చెందిన 8 మంది పాల్గొన్నారు, గత సంవత్సరం 19 లక్షల 71,000 కు వేలం కాగా 2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను 24 లక్షల 5000 రూపాయలకు తై బజార్ వేలం జరిగింది, వేలం పాటలో గ్రామానికి చెందిన చింతల భూపాల్ అత్యధికంగా వేలం పాడి తైబజార్ ను కైవసం చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫిక్ తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తంగళ్లపల్లి గ్రామంలో రూ.23 లక్షల సీసీ రోడ్ పనులకు శుభారంభం



**కోహెడ, మార్చి 28(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో రూ. 23 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ పనులకు ఘనంగా శుభారంభం జరిగింది. రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంజూరు చేసిన ఈ పనులను కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజు , గ్రామ సర్పంచ్ బోయిని సంపత్ కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ రూ. 23 లక్షల నిధులు మంజూరు చేయడంతో ఈ సీసీ రోడ్ పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య

**–మృతురాలు వారణాసి చంద్రమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం...**



**కల్వకుర్తి. మార్చ్28 మన వార్త ప్రతినిధి** వెల్దండ మండల కేంద్రానికి చెందిన వానరాశి చంద్రమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మృత దేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం వారణాసి చంద్రమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేయడంజరిగింది. అదేవిధంగా కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని ఎప్పుడూ ఏలాంటి సహాయం కావాలన్నా అండగా ఉంటామని భరోసా కల్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఏలాంటి పదవి లేకుండా వెల్దండ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జోగయ్య 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం ఎంతో గొప్ప విషయమని ఆయనకు తమ కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాజీ ఎంపిటిసి చలిచీమల నిరంజన్, వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్,4 వ వార్డు సభ్యులు జంగిలి ఆనంద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము నాగేష్, మట్ట శ్రీను, మావిళ్ళ గణేష్, కోట్ల శేఖర్, బెట్టి సైదులు, శివ, సిద్దు,గొడుగు శివ, వానరాశి రాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతులపై పట్టపగలే దాడి బంగారం చోరీ...




**చిన్న శంకరంపేట మార్చి 28 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం జంగారాయి గ్రామంలో ఈనెల 25న తుమ్మల అంజయ్య సావిత్రమ్మ దంపతులపై రాడుతో దాడి చేసి బంగారాన్ని దోచుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుని పట్టుకోవడం కోసం బృందాలుగా ఏర్పడి 48 గంటల్లోనే కేసులు చేదించారు, ఈ కేసులో ఏఎస్పీ మహేందర్ సంగనా స్థలాన్ని పరిశీలించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు, నేడు తూప్రాన్ బస్ స్టాప్ లో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని పోలీసులు పట్టుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకొవడం జరిగింది అతని వద్ద నుండి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ నిందితుడు వెంకటనారాయణ ఎలాంటి పని చేయకుండా జల్సాలకు పాల్పడి చేసిన అప్పులు తీర్చడానికి అదే విధంగా తన ఆర్థిక అవసరాలు తీర్చుకోవడం కోసం సులువుగా డబ్బులు సంపాదించడం కోసం పథకం ప్రకారం తూప్రా నుండి శంకరంపేట వరకు బస్సులో వచ్చిన ఆయన జంగారాయి గ్రామానికి వెళ్లి తన భార్య యొక్క అమ్మమ్మ తాతలు అయిన తుమ్మల అంజయ్య సావిత్రమ్మ లను నిందితుడు వెంకటనారాయణ గుర్తుపట్టకుండా ముసుగు వేసుకొని కత్తితో బెదిరించి ఇనుప రాడుతో కొట్టి వారి ఒంటి మీద ఉన్న బంగారు ఆభరణాలను దోచుకుని వెళ్ళిపోయాడని, చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందని అదేవిధంగా అతను ఉపయోగించిన టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ తో పాటు ఇనుపరాడును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు, 24 గంటల్లో కేసు చేదించడానికి కృషి చేసిన తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామయంపేట సిఐ వెంకట రాజా గౌడ్, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ సిసిఎస్ ఎస్ ఐ శివానందం, నిజాంపేట ఎస్సై రాజేష్, నర్సాపూర్ ఎస్సై రంజిత్ రెడ్డి,, అల్లాదుర్గ్ ఎస్ఐ శంకర్, సిసిఎస్ టీమ్, ఐటీ కోర్ టీం, లను ఆయన అభినందించి రివార్డులను అందజేశారు.


## జాతీయ లోక్ అదాలత్ తోనే కేసులు పరిష్కార మవుతాయి..

**–జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజ్...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 28** జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలోని అన్ని కోర్టులలో శనివారం రోజు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో ప్రారంభించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కేసును పరిష్కరిస్తూ ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కుటుంబ వివాదాన్ని పరిష్కరించుకున్న భార్య , భర్తలను అభినందించి మాట్లాడుతూ కోర్టులో పెండింగులో ఉన్న రాజీ పడదగిన కేసులలో పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకు సమయం డబ్బు ఆదాతో పాటు శాంతియుత సమాజ శ్రేయస్సుకు దోహద పడిన వారి గా ఉంటారని సూచించారు. చిన్న చిన్న కారణాలతో దారి తీసిన వివాదాలను పట్టింపు లేకుండా పరిష్కరించు కోవాలని , ఇరువురు రాజీతో స్నేహపూర్వకంగా మెలగాలని అన్నారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా , ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి మిలింద్ కాంబ్లీ , ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి , రెండవ తరగతి మెజిస్ట్రేట్ జ్యోతిరావు , లోక్ అదాలత్ సభ్యులు జి. నాగేంద్రమ్మ , కె. మల్లేష్ , సి. హెచ్. ఐలయ్య , కె. గోపాల్ రావు , న్యాయవాదులు , పోలీసు యంత్రాంగం పాల్గొన్నారు. రాజీ పడిన కక్షిదారులకు ఈ సందర్భంగా అవార్డు పత్రాలను అందజేశారు. ఈలోక్ ఆదాలత్ లో 7 సివిల్ కేసులు , 2163 క్రిమినల్ కేసులు , 23 పి ఎల్ సి కేసులు , మొత్తంగా 2193 కేసులు పరిష్కరింబడ్డాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.

## బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాసు ను కలిసిన బి.ఆర్.ఎస్.వి అధ్యక్షులు జుబేర్



**ఎల్లారెడ్డిపేట మార్చి 28 : (మన వార్తా ప్రతినిధి)**బి ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాసు ను ఎల్లారెడ్డిపేట మండల బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు జుబేర్ హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు, అనంతరం శాలువా కప్పి జుబేర్ సన్మానించారు,

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్...



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 28** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చింతకింద రాజు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆలేరు శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చింతకింద రాజుకి వారి కుటుంబ సభ్యులకు పట్టువస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త ఇంటిలో ఆనందంగా , ఆయు రారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు , కార్యకర్తలు , స్థానికులు పాల్గొన్నారు.

## పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కానఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంనిర్వహించిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 28( మనవార్త ప్రతినిధి)**సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కారుణ్య నియమకాలు టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియల గురించి సమీక్షించి, ఉద్యోగులకు సంబందించిన టెర్మినల్ బెనెఫిట్స్ చెల్లింపులను సకాలం లో పూర్తి చేయాలని, ఉద్యోగుల సంక్షేమం కి సంబందించిన అంశాలలో ఎటువంటి జాప్యం చేయకుండా నిబంధనలనుసరించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్...

**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 28** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట



పట్టణ శ్రీరాం నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన ఫిజియోథెరపీ సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. ప్రమాదాలు , వృద్ధాప్య సమస్యలు , కండరాల నొప్పులు , శస్త్ర చికిత్సల తర్వాత పునరుద్ధరణ చికిత్సలకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని , ఇలాంటి ఆధునిక వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. స్థానిక ప్రజలు , నాయకులు , కార్య కర్తలు పాల్గొని ఎమ్మెల్యేకి అభినందనలు తెలిపారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన సర్పంచ్ స్రవంతి సతీష్...



**చేగుంట మార్చి 28 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా చేపడుతున్న సిసి రోడ్డు పనులను సర్పంచ్ స్రవంతి సతీష్ పరిశీలించారు, నాణ్యత లోపం లేకుండా పనులు చేపట్టాలని, పనులలో నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్ పై అధికారులు చర్యలు చేపట్టాలని స్రవంతి సతీష్ తెలిపారు,

## కుటుంబ కలహాలతో రెండేళ్ల కుమారుడితో గోదావరిలో దూకిన మహిళ




**భద్రాచలం, మార్చి 28. ( మన వార్త ప్రతినిధి ).**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం శనివారం విషాదానికి దగ్గరగా వెళ్లిన ఘటన సకాలంలో స్పందించిన స్థానికులు, రక్షణ సిబ్బంది అప్రమత్తతతో సుఖాంతమైంది. పాల్వంచ మంచికంటి నగర్‌కు చెందిన స్వరూప అనే మహిళ కుటుంబ కలహాల నేపథ్యంలో తన రెండేళ్ల కుమారుడితో కలిసి భద్రాచలం గోదావరి వంతెనపై నుంచి నదిలోకి దూకింది. అదే సమయంలో అక్కడ ఉన్న బోటు నడిపే ప్రసాద్, చేపల వేటకు వెళ్లిన ఇద్దరు స్థానిక యువకులు ఈ ఘటనను గమనించి వెంటనే స్పందించారు. వారి సహకారంతో డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ (డిడిఆర్ఎఫ్) బృందం సత్వర చర్యలు చేపట్టి తల్లీ, కొడుకులను నీటిలో నుంచి సురక్షితంగా బయటకు తీశారు. తర్వాత వెంటనే అంబులెన్స్ ద్వారా వారిని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు తక్షణ చికిత్స అందించి వారిద్దరినీ ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు. ప్రస్తుతం తల్లి, కుమారుడు ఆరోగ్యంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనలో అప్రమత్తంగా వ్యవహరించి ప్రాణాలను రక్షించిన బోటు ప్రసాద్, డిడిఆర్ఎఫ్ సిబ్బంది మరియు స్థానిక యువకులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. పూర్తి వివరాలు తెలియవలసి యున్నది.

## హెచ్.ఎం టివి ఆధ్వర్యంలో ఎడ్యుకేషనల్ అవార్డ్స్ 2026 లో పాల్గొన్నప్రభుత్వ విప్...

**–ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 28** హైదరాబాద్ లోని రాష్ట్ర రోడ్డు రవాణా



సంస్థ లో హెచ్ ఎం టివి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెషనల్ ఎడ్యుకేషనల్ అవార్డ్స్ 2026 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు & భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా రంగంలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య , విద్యా రంగ అభివృద్ధి , యువతలో ప్రతిభ ప్రోత్సాహం అవసరమని వివరించారు.

## జన గణన 2027 ను పారదర్శకంగా నిర్వహించాలి...

**–జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 28** జన గణన 2027 ను పారదర్శకంగా ,



సమగ్రంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. శని వారం రోజు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జనగణన– 2027 ఫేజ్1 గృహాల గణనకు సంబంధించి క్షేత్రస్థాయి శిక్షకుల (ఫీల్డ్ ట్రైనర్స్) శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మే 11 నుండి ప్రారంభమయ్యే గృహాల గణనలో ఎలాంటి తప్పులకు తావు లేకుండా ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేసే విధానాన్ని సమగ్రంగా చేపట్టాలన్నారు. ప్రతి అధికారి తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. అలాగే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణను సమగ్రంగా , నాణ్యంగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనగణన అధికారి వెంకటరమణ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...

**–రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం పంపిణీ చేశారు....**

**ఎల్లారెడ్డిపేట మార్చి 28: (మన వార్త ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామంలోని సీఎం రిలీఫ్ ఫండ్




చెక్కులను పంపిణీ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 88 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పంపించడం జరిగిందన్నారు పేద ప్రజలను ఆదుకోవడానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ 5 లక్షల రూపాయల నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు అత్యవసర చికిత్సల కోసం నిమ్స్ లో చికిత్స పొందుతూ ఉంటే ఎల్ ఓ సి లను కూడా అందిస్తామన్నారు ముందుగా డబ్బులు ఖర్చు పెట్టుకుంటే ముఖ్యమంత్రి సహాయనిధికి పంపించి వారికి డబ్బులు ఇప్పించడం జరుగుతుందన్నారు నారాయణపూర్ గ్రామంలో 8 మందికి 1, లక్ష 90, వేలు చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి నాయకులు సిరిపురం మహేందర్ దొమ్మాటి రాజు తదితరులు పాల్గొన్నారు

# వీధి కుక్కల బారి నుండి ప్రజలను రక్షించాలి...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 28** వీధి కుక్కల దాడులను నివారించి , ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శనివారం రోజు కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ , ఎస్పీ అక్షాంశ్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , మున్సిపల్ కమిషనర్లు , పశుసంవర్ధక శాఖ సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వీధి కుక్కల బెడద అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి , వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కుక్కల నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభావిత ప్రాంతాల్లో కుక్కలను బంధించడం , ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కుక్కకాటు ద్వారా వ్యాపించే రేబిస్ వ్యాధిని నివారించేందుకు వీధి కుక్కలను గుర్తించి , వాటికి యాంటీ రేబిస్ టీకాలు వేయాలని స్పష్టం చేశారు. అలాగే కుక్కల జనాభాను నియంత్రించేందుకు పెద్ద ఎత్తున స్టెరిలైజేషన్ (జనన నియంత్రణ) ఆపరేషన్లు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలలు , ఆసుపత్రులు , ఆర్టీసీ బస్టాండ్‌లు వంటి ప్రజలు అధికంగా రాకపోకలు చేసే ప్రాంతాల్లో ఉన్న కుక్కలను వెంటనే నియంత్రించాలని పేర్కొన్నారు. స్టెరిలైజేషన్ అనంతరం కుక్కలను తగిన షెల్టర్లలో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారులపై వీధి కుక్కలు మరియు ఇతర జంతువులు సంచరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని , వాటిని నివారించేందుకు ప్రత్యేక పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సి పాలిటీలు , గ్రామపంచాయ తీల పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు , పాఠశాలలు , ఆసుపత్రుల వద్ద కుక్కలను గుర్తించి , వాటికి స్టెరిలైజేషన్ చర్యలు చేపట్టాలని తెలిపారు. స్టెరిలైజేషన్ , రేబిస్ టీకా డ్రైవ్ ను క్రమం తప్పకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పశు సమర్థక శాఖ వైద్యులు , మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్య వేక్షించాలి అన్నారు. అదేవిధంగా చెత్త నిర్వహణ సక్రమంగా లేక పోవడం వల్ల వీధి కుక్కల సంఖ్య పెరిగే అవకాశం ఉందని మున్సిపల్ అధికారులు చెత్త సేకరణను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో వీధి కుక్కలను గుర్తించి వాటికి స్టెరిలైజేషన్ చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా జనాభా ఎక్కువ ఉండే చోట క్రమం తప్ప కుండా డ్రైవ్ నిర్వహించి కుక్కలకు స్టెరిలైజేషన్ చేయాలన్నారు. అలాగే కుక్కలు రోడ్లపై తిరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై తిరిగే జంతువులను , కుక్కలను తరచూ పెట్రోలింగ్ చేస్తూ గుర్తించి ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి , ఆర్ అండ్ బి శాఖ అధికారి సరిత , పశు సంవర్ధక శాఖ అధికారి జానయ్య , జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ , జిల్లా వైద్యశాఖ అధికారి మనోహర్ , జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ , మున్సిపల్ కమిషనర్లు , ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీరాముడు ధర్మానికి, న్యాయానికి, సత్యానికి ప్రతీక



**మధిర, మార్చి 28(మనవార్త ):**మధిర పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్కని దేవాలయ చైర్మన్ వంగవేటి రాజశేఖర్ ప్రధాన అర్చకులు నారాయణచార్యులు మరియు దేవాలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి దేవాలయంలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మల్లు నందిని విక్రమార్క ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీరాముడు ధర్మానికి, న్యాయానికి, సత్యానికి ప్రతీక అని కొనియాడారు. శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని, వాటి ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటాయని తెలిపారు. ఈ పవిత్ర శ్రీరామనవమి సందర్భంగా భక్తులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తావివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అవధానాల భాస్కర రావు కమిటీ సభ్యులు గడ్డం సుగుణ , బొల్లేపల్లి వనజ, పిల్లలమర్రి ధనలక్ష్మి, చంపసాల నరసింహారావు తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమా..

**దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపిన సబ్బాని వెంకట్**

**జమ్మికుంట/హుజురాబాద్,మార్చి 28( మన వార్త ప్రతినిధి):**హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో ఏర్పాటు



చేస్తున్న డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. దీక్ష శిబిరాన్ని ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల ప్రాణాలు పోతున్నాయి అన్న పట్టించుకునే నాయకులే లేరని విమర్శించారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులకు, ప్రజా ప్రతినిధులకు అవకాశం కల్పించి మంత్రులుగా ఎమ్మెల్యేలుగా గెలిపించుకున్న హుజురాబాద్ నియోజకవర్గానికి అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని, ఉత్త తెలంగాణ జిల్లాలకు సంబంధించిన చెత్తను తీసుకురావడం లో విజయం సాధించారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కాంగ్రెస్ పార్టీ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లి ఇక్కడ ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్ ను వేరే చోటుకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాబోయే ప్రజాక్షేత్రంలో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్తారని సబ్బాని హెచ్చరించారు. స్థానిక విలేకరులతో కలిసి డంపింగ్ యార్డ్ పరిశీలన చేసిన సబ్బాని మండల కేంద్రంలోని సిర్సపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నటువంటి డంపింగ్ యార్డ్ ను సబ్బాని వెంకట్ ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్బాని మాట్లాడుతూ హుజరాబాద్ మండలానికి సంబంధించిన చెత్తని తీసుకొచ్చి మూడు నాలుగు ఎకరాల్లో ఖాళీస్తేనే పరిస్థితి దారుణంగా ఉందని అలాంటిది ఉత్తర తెలంగాణ జిల్లాల అయినటువంటి వరంగల్ సిద్దిపేట కరీంనగర్ ఉమ్మడి జిల్లాల నుండి సేకరించిన చెత్తను తీసుకొచ్చి ఇక్కడ వేస్తే చుట్టుపక్కల 20 నుండి 30 కిలోమీటర్ల లోపు ప్రజలు ఇళ్లల్లో నివసించే పరిస్థితి ఉంటుందా అని ప్రశ్నించారు. ప్లాస్టిక్ ను కాలిస్తే దాని నుండి వచ్చే పొగ వల్లన ప్రజలు ఊపిరితిత్తుల క్యాన్సర్, చర్మ వ్యాధులు వ్యాప్తి చెంది చుట్టుపక్క గ్రామాల్లో ప్రజలు నివసించలేని భయంకరమైన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నివాస ప్రాంతాలకు దూరంగా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ఈ యొక్క డంపింగ్ యార్డ్ ను అక్కడికి తరలించాలని సబ్బాని వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ మెగా వైద్య శిబిరం విజయవంతం..

**జమ్మికుంట, మార్చి 28( మన వార్త (ప్రతినిధి):**తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా కలెక్టర్ ,జిల్లా వైద్యారోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు మంగళవారం జమ్మికుంట మండలం



వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరానికి ముఖ్య అథితి గా వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్ హాజరై, వైద్య శిబిరాన్ని ప్రారంభించినారు.మెగా వైద్య శిబిరంలో 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 37 మందికి ల్యాబ్ పరీక్షలు చేసి, వారి రక్త నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం టి హబ్ కు పంపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండా అర్జున్, డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్ నుండి వచ్చిన ఆరు రకాల వైద్యుల సేవలు ఉపయోగించు కోవాలని వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు సూచించారు. ఎముకల,డెంటల్, కండ్ల, ప్రిడియాటిక్స్, గైనాకలజీ మరియు జనరల్ మెడిసిన్ లకు సంబందించిన ఆరోగ్య సమస్యలు ఉన్న వారు వైద్యులకు చూపించుకొని, పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఆరోగ్యశీ పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఎండ తీవ్రతలవల్ల ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు వడ దెబ్బకు గురయే అవకాశం ఉందని, వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవి కాలంలో తెలుపు రంగు కాటన్ దుస్తులు ధరించాలని, తలకి టోపీ, రూమాలు ధరించాలని, రోజుకి మూడు నుండి ఐదు లీటర్ల మంచి నీరు త్రాగాలని, ఎండలేని సమయంలో వ్యవసాయ, ఉపాధి హామీ పనులు చేసుకోవాలని, డి హై డ్రెషన్ కాకుండా ఉండేందుకు ఓ ఆర్ యస్ ద్రావనాలను తీసుకోవాలని ప్రజలకు, గ్రామస్తులకు సూచించిన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్ గారు, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సతీష్, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, సదానందం, స్పెషలిస్ట్ డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఫార్మసిస్టు రాజశ్రీధర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ఏఎన్ఎం లు రమ, కవిత, హైమావతి, రజిత, సంధ్యారాణి, పంచాయతీ సెక్రటరీ రాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎల్బీ స్టేడియంలో ఎమ్మెల్యేల క్రీడలు ప్రారంభం...

**-హజరైన ఎం రెవంత్ రెడ్డి విప్ లు మంత్రులు ఎమ్మెల్యేలు...**

**-క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత శారీరక ధృఢత్వాన్ని పెంచుతాయి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 28** హైదరాబాద్ లోని ఎల్.బీ స్టేడియంలో



శనివారం రోజు ఎమ్మెల్యేల క్రీడా వేడుకల ప్రారంభ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్ర మంత్రులు , ఎమ్మెల్యేలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ క్రీడల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ , ప్రజాప్రతినిధులు కూడా శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడం చాలా అవసరమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యేలు గా మేము క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యం మెరుగు పడటమే కాకుండా , ప్రజలకు కూడా మంచి సందేశం అందుతుందని తెలిపారు. ఈ వేడుకలో పలువురు ఎమ్మెల్యేలు , ప్రజా ప్రతినిధులు పాల్గొని ఉత్సాహంగా క్రీడా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో ప్రారంభమైంది.

# అట్టహాసంగా శ్రీరామచంద్ర మూర్తికి పట్టాభిషేకం..



**ఇల్లందకుంట,మార్చి28( మన వార్త (ప్రతినిధి):**అపర భద్రాద్రి గారి పేరుగాంచిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామచంద్రమూర్తి పట్టాభిషేకం అట్టహాసంగా జరిగింది. బ్రహ్మోత్సవాలు భాగంగా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ రామచంద్ర మూర్తికి శనివారం పట్టాభిషేకం వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి పురస్కరించుకొని ఇల్లంతకుంట లో శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నవమి శుక్రవారం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది,దశమి శనివారం శ్రీరామ పట్టాభిషేకం జరిపించడం ఆనవాయితీ చైత్ర శుద్ధ దశమి మి ధర్మరాజు దశమి శాలివాహన జయంతి అనే పేరుతోనే పిలుస్తారు. ఈరోజు శ్రీరామ నామస్మరణ చేస్తే మనసుకు ఆయనే రాజు అనే భావన స్థిరపడుతుంది. శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామ పట్టాభిషేకం,సువర్ణ పుష్పార్చన కనులకు విందుగా జరిగింది. సీతాసమేతంగా శ్రీరాముడికి వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు.పట్టాభిషేక మహోత్సవాన్ని తిలకించడానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమములో ఆలయ కమిటీ,ఆలయ నిర్వాహకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# డాలర్‌తో రూపాయి చారిత్రక పతనం..!



**ముంబై,** భారత కరెన్సీ రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. శుక్రవారం ఇంట్రాడే ట్రేడింగ్‌లో రూపాయి మారకం విలువ 94.85 వద్దకు చేరుకుని ఆల్‌టైమ్ లోను నమోదు చేసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి రూపాయి 0.9 శాతం నష్టంతో 94.81 వద్ద స్థిరపడింది.పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడులు భారీగా బయటకు వెళ్లడం ఈ పతనానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. ముఖ్యంగా ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారడం గ్లోబల్ మార్కెట్లపై ప్రభావం చూపుతోంది.రూపాయి విలువను స్థిరపరచేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అప్పుడప్పుడూ డాలర్లను విక్రయిస్తూ జోక్యం చేసుకుంటున్నప్పటికీ, రూపాయి పతనం పూర్తిగా ఆగడం లేదు. స్పాట్ మార్కెట్ కంటే ఫార్వర్డ్ సెగ్మెంట్‌లో ఆర్‌బీఐ ఎక్కువగా జోక్యం చేసుకుంటోందని కరెన్సీ డీలర్లు చెబుతున్నారు.ఇక విదేశీ పెట్టుబడిదారులు కూడా భారత మార్కెట్ల నుంచి భారీగా నిధులను ఉపసంహరించుకుంటున్నారు. శుక్రవారం ఒక్కరోజే సుమారు ₹850 కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను విక్రయించారు. మరోవైపు, ప్రభుత్వ బాండ్ల యీల్డ్స్ కూడా దాదాపు రెండేళ్ల గరిష్ఠ స్థాయికి చేరి 10 ఏళ్ల బెంచ్‌మార్క్ బాండ్ యీల్డ్ 6.95 శాతానికి పెరిగింది.మొత్తానికి, గ్లోబల్ ఆర్థిక అస్థిరత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, పెట్టుబడుల ప్రవాహంలో మార్పులు all కలిసి రూపాయి విలువపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# బంగారం పెరిగింది వెండి 15 వేల డౌన్..!




**హైదరాబాద్,** అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరల్లో మరోసారి మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో గ్లోబల్ మార్కెట్లపై ప్రభావం పడింది. ఈ ప్రభావం పసిడి ధరల పెరుగుదలకు దారితీస్తే, వెండి ధరలు మాత్రం భారీగా పడిపోయాయి.అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు సుమారు 4,494 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అదే సమయంలో వెండి ధర ఔన్సుకు 69.80 డాలర్ల వద్ద కొనసాగుతోంది. క్రూడాయిల్ ధరలు కూడా బ్యారెల్‌కు 114 డాలర్లకు చేరుకోవడం గమనార్హం. రూపాయి విలువ కూడా డాలర్‌తో పోలిస్తే బలహీనపడుతూ సుమారు ₹94.80 వద్ద ట్రేడవుతోంది. ఈ పరిణామాలన్నీ కలిసి బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపిస్తున్నాయి.దేశీయ మార్కెట్ విషయానికి వస్తే, హైదరాబాద్‌లో బంగారం ధరలు పెరిగాయి. 22 క్యారెట్ల బంగారం తులానికి సుమారు ₹950 పెరిగి ₹1,33,450కు చేరుకుంది. అలాగే 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర కూడా ₹1,000కు పైగా పెరిగి 10 గ్రాములకు ₹1,44,710 వద్ద కొనసాగుతోంది. గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు మళ్లీ పెరగడం మార్కెట్ వర్గాల్లో చర్చకు దారి తీసింది.ఇక వెండి ధర మాత్రం భారీగా పడిపోయింది. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర సుమారు ₹15,000 వరకు తగ్గి ₹2.45 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఒక దశలో ₹4.25 లక్షలకు చేరుకున్న వెండి ధరలు ఇప్పుడు గణనీయంగా దిగివచ్చాయి. దీంతో వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది అనుకూల సమయంగా భావిస్తున్నారు.మొత్తానికి, అంతర్జాతీయ ఉద్రిక్తతలు, కరెన్సీ మార్పులు, క్రూడాయిల్ ధరల పెరుగుదల శ్రీశ్రీ కలిసి బంగారం ధరలను పైకి లాగుతుండగా, వెండి ధరలు మాత్రం పడిపోవడం మార్కెట్‌లో మిశ్రమ ధోరణిని చూపిస్తోంది.

# ఎల్‌పీజీ బుకింగ్ పేరుతో సైబర్ మోసాలు..




**న్యూఢిల్లీ,** దేశంలో ఎల్‌పీజీ సిలిండర్ బుకింగ్ పేరుతో పెరుగుతున్న సైబర్ మోసాలపై కేంద్ర ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ చేసింది. గ్యాస్ బుకింగ్, సబ్సిడీ అప్‌డేట్ లేదా కేవైసీ పేరుతో కేటుగాళ్లు అమాయక వినియోగదారులను లక్ష్యంగా చేసుకుంటున్నారని అధికారులు వెల్లడించారు.ఫేక్ వెబ్‌సైట్లు, వాట్సాప్ లింకులు, నకిలీ ఫోన్ కాల్స్ ద్వారా ఈ మోసాలు జరుగుతున్నాయని గుర్తించారు. గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులమని నమ్మిస్తూ వినియోగదారులను సంప్రదించి, సిలిండర్ డెలివరీ లేదా అకౌంట్ యాక్టివేషన్ పేరుతో ఓటీపీలు అడుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఇలా సేకరించిన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం ఆధారంగా ఖాతాల నుంచి డబ్బులు కాజేస్తున్నారు.ఇంకా కొందరు నేరగాళ్లు తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్లు అందిస్తామని నమ్మించి, నకిలీ యాప్‌లు (ఏపీకే ఫైల్స్) డౌన్‌లోడ్ చేయిస్తుండటం మరింత ప్రమాదకరంగా మారింది. ఈ యాప్‌ల ద్వారా మొబైల్ ఫోన్లను హ్యాక్ చేసి, వినియోగదారుల డేటాను దుర్వినియోగం చేస్తున్నట్లు కేంద్రం తెలిపింది.ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వ్యక్తులకు బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఇవ్వకూడదని హెచ్చరించింది. అధికారిక గ్యాస్ సంస్థలు ఫోన్ ద్వారా ఓటీపీలు అడగవని స్పష్టం చేసింది.గ్యాస్ బుకింగ్ కోసం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీ), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్) వంటి సంస్థల అధికారిక యాప్‌లు లేదా వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించాలని సూచించింది. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని, మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కేంద్రం కోరింది.మొత్తానికి, డిజిటల్ సేవలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండడం అత్యంత అవసరమని అధికారులు సూచిస్తున్నారు.

## సింపుల్‌గా పెళ్లి పీటలెక్కనున్న బెల్లంకొండ సాయి శ్రీనివాస్..!



**హైదరాబాద్,** టాలీవుడ్‌లో మరో యంగ్ హీరో పెళ్లి బంధంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ తనయుడు, హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలో వివాహం చేసుకోనున్నారు. ఎలాంటి హడావిడి లేకుండా సింపుల్‌గా ఈ పెళ్లిని జరపాలని ఆయన నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇటీవలే తనకు కాబోయే జీవిత భాగస్వామి కావ్య రెడ్డిని సాయి శ్రీనివాస్ అధికారికంగా పరిచయం చేశారు. ఆ సందర్భంగా ఇరు కుటుంబాలు కలిసిన వేడుక సాదాసీదాగా జరిగినప్పటికీ, అది నిశ్చితార్థం కాదని ఆయన స్పష్టం చేశారు. కేవలం కుటుంబ సభ్యుల మధ్య జరిగిన పరిచయ కార్యక్రమమేనని తెలిపారు. ఇప్పుడు అధికారికంగా నిశ్చితార్థానికి తేదీ ఖరారైంది. ఏప్రిల్ 5న హైదరాబాద్లో సాయి శ్రీనివాస్-కావ్యల ఎంగేజ్మెంట్ జరగనుంది. ఈ వేడుకను ఇరు కుటుంబాల పెద్దలు, అత్యంత సన్నిహితుల సమక్షంలో నిర్వహించనున్నారు. టాలీవుడ్‌కు చెందిన కొంతమంది ప్రముఖులకు కూడా ఆహ్వానం పంపనున్నట్లు తెలుస్తోంది. వివాహ వేడుక విషయానికి వస్తే, ఏప్రిల్ 29న తిరుపతిలో సాదాసీదాగా పెళ్లి జరపాలని నిర్ణయించారు. ఏడుకొండల వాడి సన్నిధిలో ఈ జంట వివాహ బంధంతో ఒక్కటవనుంది. అనంతరం మే 1న హైదరాబాద్‌లో సినీ ప్రముఖుల కోసం గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం సెలబ్రిటీ వెడ్డింగ్స్ అంటే డెస్టినేషన్ వెడ్డింగ్స్, ప్రీ-వెడ్డింగ్ పార్టీలు, బ్యాచిలర్ సెలబ్రేషన్స్ వంటి హంగామా ఎక్కువగా కనిపిస్తున్న వేళ, సాయి శ్రీనివాస్ మాత్రం సింపుల్ వెడ్డింగ్‌ను ఎంచుకోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కావ్య రెడ్డి విషయానికి వస్తే, ఆమెకు సినీ రంగంతో ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ న్యాయవాది కుమార్తె అయిన ఆమెతో సాయి శ్రీనివాస్ కొంతకాలంగా ప్రేమలో ఉన్నట్లు సమాచారం. కుటుంబ సభ్యుల సమ్మతితో ఇప్పుడు వివాహం చేసుకోబోతున్నారు. ఇటీవల జరిగిన చిన్న వేడుకకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇక సినిమాల పరంగా చూస్తే, గతేడాది విడుదలైన 'భైరవం', 'కిష్కింధ పురి' చిత్రాలతో మంచి విజయాలు అందుకున్న సాయి శ్రీనివాస్ ఈ ఏడాది కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. పలు దర్శకులతో కలిసి 'హైందవ', 'రామమ్', 'టైసన్ నాయుడు' వంటి సినిమాల్లో నటిస్తున్నారు. త్వరలో ఈ చిత్రాలకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ రానున్నాయి. మొత్తానికి, సింపుల్‌గా పెళ్లి చేసుకోవాలనే సాయి శ్రీనివాస్ నిర్ణయం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆయన కొత్త జీవితానికి అడుగుపెట్టబోతుండటంతో సినీ వర్గాలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## మళ్లీ గర్జించబోతున్న హిట్‌మ్యాన్..



**ముంబై,** ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు క్రికెట్ ప్రపంచం మొత్తం రోహిత్ శర్మ వైపే దృష్టి సారించింది. ముంబై ఇండియన్స్ మాజీ సారథి అయిన రోహిత్ ఈసారి కొత్త లుక్, అదిరిపోయే ఫిట్‌నెస్‌తో అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నాడు. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా దిగ్గజ బౌలర్ డేల్ స్టెయిన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. రోహిత్ ఈ సీజన్‌లో 500కిపైగా పరుగులు సాధించే అవకాశం ఉందని స్టెయిన్ అభిప్రాయపడ్డాడు. "రోహిత్ ఇప్పుడు చాలా ఫిట్‌గా కనిపిస్తున్నాడు. అతని కళ్లలో గెలవాలనే కసి స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఐపీఎల్‌లో అతను గన్స్ బ్లేజింగ్ స్టైల్లో ఆడతాడు. అయితే అది అర్థంలేని అగ్రెషన్ కాదు.. పరిస్థితులకు అనుగుణంగా కంట్రోల్డ్‌గా, క్లాస్‌గా ఆడతాడు" అని స్టెయిన్ పేర్కొన్నాడు. 2025లో టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత రోహిత్ పూర్తిగా తన ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాడు. ముఖ్యంగా 2027 వన్డే ప్రపంచకప్‌ను లక్ష్యంగా పెట్టుకుని తన శరీరాన్ని పూర్తిగా మార్చుకున్నాడు. ఇదే అతని ఆటలో కూడా స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు. ఇక ఈ సీజన్‌లో రోహిత్‌కు ఓపెనింగ్ భాగస్వాములుగా క్వింటన్ డికాక్ లేదా ర్యాన్ రికిల్టన్ లాంటి విధ్వంసకర ఆటగాళ్లు ఉండడం కూడా అతనికి అదనపు బలం కావచ్చు. ఇక మార్చి 29న వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్తో జరిగే మ్యాచ్‌తో ముంబై ఇండియన్స్ తన ప్రయాణాన్ని ప్రారంభించనుంది. ఈ మ్యాచ్‌లోనే రోహిత్ తన ఫామ్‌ను చూపిస్తాడని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భారత క్రికెట్ ప్రస్తుతం అద్భుతమైన దశలో ఉందని, గెలుపు ఒక సంస్కృతిగా మారిందని స్టెయిన్ ప్రశంసించాడు. ఆ విజయ సంస్కృతిని ముందుకు తీసుకెళ్లడంలో రోహిత్ వంటి సీనియర్ ఆటగాళ్ల పాత్ర కీలకమని ఆయన అభిప్రాయపడ్డాడు. మొత్తానికి "హిట్‌మ్యాన్" మళ్లీ మైదానంలో సిక్సర్ల వర్షం కురిపించేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఈ సీజన్‌లో అతని బ్యాట్ ఎంత గర్జిస్తుందో చూడాల్సిందే.

## హాలీవుడ్‌ను వీడనున్న ఆస్కార్ వేడుకలు 2029 నుంచి కొత్త వేదిక




**లాస్ ఏంజిల్స్,** ప్రపంచ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అకాడమీ అవార్డ్స్ (ఆస్కార్) వేడుకలు ఒక చారిత్రాత్మక మార్పుకు సిద్ధమవుతున్నాయి. దశాబ్దాలుగా హాలీవుడ్లో నిర్వహిస్తున్న ఈ వేడుకలు, 2029 నుంచి కొత్త వేదికకు మారనున్నాయి. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వెల్లడించిన వివరాల ప్రకారం, 2029 నుంచి 2039 వరకు పదేళ్ల పాటు ఈ వేడుకలను లాస్ ఏంజిల్స్ లైవ్ కాంప్లెక్స్‌లోని పీకాక్ థియేటర్లో నిర్వహించనున్నారు. ఇందుకోసం ప్రముఖ వినోద సంస్థ హూలు+తో అకాడమీ ఒప్పందం కుదుర్చుకుంది. 2001 నుంచి ఆస్కార్ వేడుకలకు ఆతిథ్యం ఇస్తున్న డాల్బీ థియేటర్ యుగం, 2028లో జరగబోయే 100వ వార్షికోత్సవంతో ముగియనుంది. అప్పటివరకు ఈ వేడుకలు ఏబీసీ ఛానల్‌లోనే ప్రసారమవుతాయి. ఇక 2029 నుంచి 2033 వరకు జరిగే ఆస్కార్ వేడుకల ప్రసార హక్కులను యూట్యూబ్ దక్కించుకుంది. దీంతో రెడ్ కార్పెట్, తెరవెనుక విశేషాలు, ప్రధాన అవార్డు కార్యక్రమం వంటి అన్ని అంశాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినిమా అభిమానులు ఉచితంగా ఆన్‌లైన్‌లో వీక్షించే అవకాశం కలగనుంది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన వేదికపై ఈ వేడుకలను మరింత భిన్నంగా, ప్రపంచవ్యాప్తంగా మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ మార్పులు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. మొత్తానికి, ఆస్కార్ చరిత్రలో ఇది ఒక కీలక మలుపుగా భావిస్తున్నారు.

# ఐపీఎల్ దెబ్బకు విలవిల

## పీఎస్‌ఎల్‌ను వరుసగా వీడుతున్న ఆటగాళ్లు




**లాహోర్,** పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) తాజా సీజన్ ప్రారంభమైనప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో మాత్రం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) గురించే ఎక్కువ చర్చ జరుగుతోంది. పలువురు విదేశీ ఆటగాళ్లు పీఎస్ఎల్‌ను వదిలి ఐపీఎల్‌కు ప్రాధాన్యం ఇవ్వడంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఈ పరిణామంపై పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒప్పందాలను ఉల్లంఘించి ఐపీఎల్‌లో చేరుతున్న ఆటగాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల జరిగిన పరిణామాలు పీఎస్ఎల్‌కు పెద్ద దెబ్బగా మారాయి. శ్రీలంక కెప్టెన్ దాసున్ శనక, పీఎస్ఎల్‌లో లాహోర్ ఖలందర్స్ జట్టును వీడి, ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున గాయపడిన శామ్ కరన్ స్థానంలో చేరనున్నాడు. అలాగే జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజారబానీ, ఇస్లామాబాద్ యునైటెడ్ తరఫున ఆడాల్సి ఉండగా, ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్తో ఒప్పందం చేసుకున్నాడు. ఆస్ట్రేలియా పేసర్ స్పెన్సర్ జాన్సన్ కూడా క్వెట్టా గ్లాడియేటర్స్ను వదిలి చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వెళ్లడం గమనార్హం. కేవలం ఆటగాళ్లు మాత్రమే కాదు, కామెంటేటర్లు సైతం ఐపీఎల్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ నిక్ నైట్ పేరు మొదట పీఎస్ఎల్ కామెంటరీ ప్యానెల్‌లో ఉన్నప్పటికీ, ఇప్పుడు ఐపీఎల్ ప్రసార జాబితాలో కనిపించడం చర్చనీయాంశమైంది. ఇక పాకిస్థాన్‌లో నెలకొన్న ఇంధన సంక్షోభం కూడా పీఎస్ఎల్‌పై ప్రభావం చూపుతోంది. పొదుపు చర్యల కారణంగా లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్ ప్రేక్షకులు లేకుండానే నిర్వహించారు. ప్రారంభోత్సవ వేడుకలను కూడా రద్దు చేశారు. ఈ మ్యాచ్‌లో లాహోర్ ఖలందర్స్ జట్టు హైదరాబాద్ కింగ్స్‌మెన్‌పై 69 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొత్తంగా చూస్తే, ఐపీఎల్ ప్రభావం పీఎస్ఎల్‌పై తీవ్రంగా పడుతుండటంతో, భవిష్యత్తులో ఈ లీగ్ పరిస్థితి ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com